# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 06 మే, 2025 | పేజీలు :6


## నీట్ ఎగ్జామ్ సరిగా రాయలేదని మనస్తాపంతో యువతి మృతి



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** నీట్ ఎగ్జామ్ సరిగా రాయలేదని మనస్తాపంతో యువతి హత్యాహత్య చేసుకున్న యువతి జగిత్యాల రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల రూరల్ మండలంలోని చల్గల్ గ్రామానికి చెందిన జంగ రాజేశం జ్యోతి దంపతుల కుమార్తె జంగ పూజ 20 సం యువతి 2023 వ సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన తర్వాత నీట్ పరీక్ష నిమిత్తం లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకొనీ, నిన్న జరిగిన నీట్ ఎగ్జామ్ సరిగా రాయలేదని, మనస్తాపం చెంది సోమవారం రోజున ఉదయం సుమారు తొమ్మిది గంటల యాభై నిమిషాల సమయంలో తన ఇంట్లోని బెడ్ రూము లో ఫ్యాన్ కు ఉరివేసుకొని చనిపోయిందని, తన తల్లి జంగ జ్యోతి ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసు వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు.

# అసైన్డ్ భూముల్లో రియల్ దందా

**ప్రజాపక్షం/చెన్నూర్:** చెన్నూరులో ప్రఖ్యాతి గాంచిన సీతారాం తోటలో ఏర్పాటు చేసిన అక్రమ వెంచర్ బండారం బట్టబయలైంది. మూడున్నర ఎకరాల అనుమతితో రెండున్నర ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి చెన్నూరు పట్టణానికి చెందిన ఓ కాంగ్రెస్ నాయకుడు అసైన్డ్ భూముల్లో నిర్వహిస్తున్న అక్రమ వెంచర్ వ్యవహారం ఆలస్యంగా వెలుగుచూసింది. పదహారు ఎకరాల వెంచర్లో ఏకంగా రెండు వందల ప్లాట్లు ఏర్పాటు చేసి పట్టణ శివారులోని సర్వే నం. 775,775/1 లో గల మూడున్నర ఎకరాల అనుమతి పత్రాలను మాత్రమే ఉపయోగించి, వందల ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేసినట్లుగా పలు ఆధారాలు బయటపడడంతో ఈ వ్యవహారంలో అధికారుల హస్తాలు సైతం ఉన్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వెంచర్లలోని ప్లాట్ల అమ్మకాలు ఇప్పటికే పూర్తి కాగా, సర్వే నం. 775/2,775/3అ1, 775/3ఆ2, 775/3అ3లో గల పదున్నర ఎకరాల అసైన్డ్ భూములను ప్లాట్ల రూపంలో అమ్మేసినప్పటికి, అట్టి భూముల వివరాలు నేటికి రికార్డుల నుంచి తొలగించకపోగా, కాంగ్రెస్ నాయకుడితో పాటు అతని కుటుంబ సభ్యులు తేరగా ప్రభుత్వ పథకాల లబ్ది పొందుతున్నారు. కొన్నేళ్లుగా తహసీల్దార్ కార్యాలయం ఎదుటే ప్రభుత్వ స్థలాన్ని అన్యక్రాంతం చేసి అసైండ్ భూముల్లోనే వెంచర్ నిర్వహిస్తున్నా, మూడున్నర ఎకరాల అనుమతి పత్రాలను ఉపయోగించి దాదాపు రెండు వందల ప్లాట్ల రిజిస్ట్రేషన్లు నిర్వహించినా అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడంపై స్థానికులు పలు రకాలుగా విమర్శలు గుప్పిస్తున్నారు.







**మరో అక్రమానికి తెరలేపుతున్న కాంగ్రెస్ నేత...**

అధికారుల కళ్లుగప్పి మూడున్నర ఎకరాల అనుమతి పత్రాలతో జల్లి కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయ వేదికగా దాదాపు రెండు వందలకు పైగా ప్లాట్ల రిజిస్ట్రేషన్లు తప్పుడు పద్ధతిలో నిర్వహించిన కాంగ్రెస్ నేత, నేటికి అతని పేరున గల అసైన్డ్ భూమి రికార్డులు ఆధారంగా చేసుకొని, సమీప ప్రభుత్వ భూమితో పాటు ఓ మైనార్టీ మహిళ పేరున గల స్థలాన్ని ఆక్రమించేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నట్లుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మామూళ్ల మత్తులో అధికారులు చేసిన తప్పిద్దాల కారణంగా నేడు మరికొంత ప్రభుత్వ స్థలంతో పాటు అమాయక ప్రజల భూములు ప్రమాదంలో ఉన్నాయని, రానున్న రోజుల్లో అతని వెంచర్లో ప్లాట్లు కొనుగోలు చేసిన కొనుగోలు దారులను కూడా మోసం చేసే అవకాశం లేకపోలేదని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు నిద్రావస్థను వీడి అక్రమంగా ఏర్పాటు చేసిన బ్లాక్ కాంగ్రెస్ నేత వెంచర్‌పై విచారణ చేపట్టి, అతనితో పాటు ఆయన కుటుంబ సభ్యుల పేరున ఉన్న భూ వివరాలు తొలగించడమే కాకుండా అక్రమ వెంచర్ నిర్వహణకు సహకరించిన అధికారులపై తగు చర్యలు తీసుకొని బ్లాక్ కాంగ్రెస్ నేత అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

## సిఎం నాయకత్వంలో అన్ని రంగాల్లో ప్రగతి



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రము అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు.జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని పెగడపల్లి మండలం కీచులాటపల్లిలో సోమవారం సాయంత్రం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క 20 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్,రామగుండం ఎమ్మెల్యే ఠాకూర్ మక్కాన్ సింగ్ తో కలిసి మంత్రి సీతక్క పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో ప్రగతి పథంలో దూసుకెళ్తున్నదని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్నదని తెలిపారు. రైతులకు మద్దతు ధర కల్పించేందుకే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. సన్నరకం వరి ధాన్యాన్ని ప్రోత్సహించేందుకు 500 రూపాయల బోనస్ ఎకరాకు రైతులకు ప్రభుత్వం చెల్లిస్తుందని పేర్కొన్నారు. అంతకుముందు కీచులాటపల్లిలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఇతర జిల్లా ఉన్నతాధికారులు మంత్రి సీతక్కకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పలువురు అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తాటిపర్తి శోభారాణి సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

### కలెక్టర్ అభిలాష అభినవ్

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నూతన భూభారతి చట్టం (ఆర్వోఆర్ చట్టం 2025) ద్వారా భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.సోమవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని రైతు వేదికలో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న భూసమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించిందని,ఈ చట్టం అమలుతో ధరణి చట్టానికి ముందున్న సాధాబైనమా ప్రక్రియ తిరిగి వినియోగంలోకి రానుందని తెలిపారు.ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండానే తహసిల్దార్ స్థాయిలోనే సమస్యలు పరిష్కారమవుతాయని వివరించారు.నూతన చట్టం ప్రకారం భూ సమస్యలపై ప్రజలు దరఖాస్తు చేస్తే,సంబంధిత అధికారులు నిర్ణిత గడువులోగా విచారించి, పరిష్కార చర్యలు చేపడతారని పేర్కొన్నారు. నేటి నుండి కుంటాల మండలంలో గ్రామ రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయని, ప్రజల నుంచి భూసంబంధిత దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. అనంతరం సదస్సులో పాల్గొన్న ప్రజలు, రైతుల సమస్యలను కలెక్టర్ స్వయంగా విని, పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ అవగాహనా సదస్సులో అదనపు కలెక్టర్(రెవెన్యూ)కిషోర్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి సందీప్ కుమార్, తహసిల్దార్ రాజు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.





## విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే





**ప్రజాపక్షం/బోధన్:** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని లైన్స్ క్లబ్ కంటి ఆస్పత్రి ఆడిటోరియం భవనంలో బోధన్ ప్రైవేట్ పాఠశాల, కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీమంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పదో తరగతి ఫలితాలలో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులను ఇంటర్మీడియట్ ఫలితాలలో మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందచేశారు. విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల కళాశాలల యాజమాన్యంకు విద్యార్థుల తల్లి దండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బోధన్ మండలంలో విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు సన్మాన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. గతంలో బోధన్ మండలం ఎడ్యుకేషన్ హబ్‌గా పేరు ఉండేదని గుర్తు చేశారు. అలాంటి పేరు మళ్లీ రావాలి అంటే బోధన్ పాఠశాలల యజమాన్యాలు, ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక చొరవ చూపి మంచి ప్రతిభ కనబరిచేలా తీర్చి దిద్దినే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసిపి శ్రీనివాస్, మండల విద్యాధికారి నాగయ్య, టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్, ట్రస్మ జిల్లా అధ్యక్షుడు ఇందూర్ కొడాలి కిషోర్, ట్రస్మ ప్రతినిధులు జయ ప్రకాష్, సూర్య ప్రకాష్, పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో ఆటో రథయాత్ర ర్యాలీ



ప్రజాపక్షం/గోదావరిఖని : రాష్ట్రవ్యాప్త ఆటో రథయాత్రలో భాగంగా గోదావరిఖని పట్టణంలో స్థానిక ఆటో డ్రైవర్లు భారీ ఆటో ర్యాలీని సోమవారం చేపట్టారు. ఆటో రథయాత్రలో పాల్గొనేందుకు గోదావరిఖని నుంచి ఆటోలు బయలుదేరి వెళ్లాయి. ఈ ర్యాలీకి మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, రాష్ట్ర కోఆర్డినేటర్ గోపయ్యయాదవ్‌లు హాజరై తమ సంఘీభావాన్ని తెలిపారు. ఆటో జెఎసి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రేణిగుంట్ల సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆటో జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కాశిపేట రాజయ్య, నాయకులు నీలారపు రవి, కాంపెల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సదానందం, కోశాధికారి జిఎల్.రెడ్డి, పాల్గొన్నారు.

## సమస్యలు చెప్పండి.. ఎమ్మెల్యేకు చెబుతా..!



ప్రజాపక్షం/అంతర్గాం : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఆకెనపల్లి, పాలకుర్తి మండలం జయ్యారం గ్రామాల్లో ఎండలో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు గ్లూకోజ్ పానీయాలను మక్కన్‌సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ సోమవారం పంపిణీ చేశారు. కూలీలు పనిచేస్తున్న ప్రదేశాల వద్దకు ఆమె వెళ్లి వారిని కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిగత లేదా గ్రామ సమస్యలు ఉంటే తనతో చెప్పాలని, రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లి అవి పరిష్కారమయ్యేలా చూస్తానని వారికి మనాలి ఠాకూర్ హామినిచ్చారు. పనితో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కూలీలకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వేములవాడలో స్వల్పంగా కంపించిన భూమి



ప్రజాపక్షం / వేములవాడ టౌన్: వేములవాడ పట్టణంలో సోమవారం సాయంత్రం 6.50 నిమిషాలకు భూమి స్వల్పంగా కనిపించింది. రెండు సెకండ్ల పాటు భూమి స్వల్పంగా పంపించడంతో ప్రజలు ఇంటి నుండి బయటకు వచ్చి ముచ్చటించుకోవటం ఒకరి కొకరు భూమి కంపించింది మీకు తెలిసిందా అంటూ పలకరించు కోవడం గమనార్హం.

## డంపు యార్డును తక్షణం తొలగించడానికి చర్యలు చేపట్టండి

వివిధ కాలనీ వాసులు



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ డంపు యార్డును తొలగించడానికి తక్షణం చర్యలు చేపట్టాలని కోరుతూ తొమ్మిదో డివిజన్ కోతిరాంపూర్ ప్రజలు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సంధర్భంగా 9వ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీ ప్రజలు, స్థానిక నాయకులు కలెక్టర్‌కు డంపు యార్డు వల్ల స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కరీంనగర్ పట్టణంలోని మొత్తం చెత్తను ఇక్కడికి పంపిస్తూ ఈ ప్రాంతాన్ని డంపింగ్ యార్డుకు కేంద్ర బిందువుగా మార్చారని తెలిపారు. పట్టణంలోని అనేక డివిజన్‌లో జిమ్, వాకింగ్ ట్రాక్స్, పట్టణంలోని అనేక ప్రాంతాల ప్రజలు ఆహ్లాదకరమైన జీవనాన్ని కొనసాగిస్తే తామంతా అనునిత్యం ఇబ్బంది పడుతూ అనారోగ్యాల బారిన పడే పరిస్థితులు వచ్చాయన్నారు. డంపు యార్డు వల్ల రాంపూర్ ప్రజల జీవన పరిస్థితి దయనీయంగా మారిందని తెలిపారు. దట్టమైన పొగలు, చెత్తా చెదారం, వ్యర్థాలు, కుళ్లిపోయిన పధార్థాల దుర్వాసనలతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు జీవించలేని పరిస్థితులు వచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. 9 వ డివిజన్ ప్రజలను పట్టిపీడిస్తున్న డంపు యార్డు సమస్య పరిష్కారాన్ని సాధ్యమైనంత త్వరలో పరిష్కరించడానికి ప్రభుత్వం, జిల్లా అధికారులు, కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ సత్వరం చర్యలు చేపట్టాలని కోరారు. స్థానిక ప్రజల ప్రాణాలకు ముప్పుగా పేరుకుపోయిన చెత్తను తొలగించి, కోతిరాంపూర్ నుంచి డంపింగ్ యార్డును తక్షణం తొలగించడానికి చర్యలు చేపట్టాలని కోరారు. లేకపోతే సమస్య పరిష్కారం కోసం డంప్ యార్డు బాధితుల సంఘం, కరీంనగర్ జేఏసీ పేరిట ఇకపై పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు.

## పాకిస్తాన్ జాతీయులను బహిష్కరించేందుకు తక్షణ చర్యలు



కలెక్టర్‌తో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

సిఎం, గవర్నర్లకు పోస్ట్, మెయిల్ ద్వారా వినతి పత్రాల సమర్పణ

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులను బహిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం సమర్పించారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్‌లకు పోస్ట్, మెయిల్ ద్వారా వినతి పత్రాలను పంపించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృ ష్ణారెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్, సీఎం, గవర్నర్‌లకు వినతి పత్రంలో విన్నవించిప ప్రధాన అంశాలలో పాకి స్తాన్ మద్దతుతో ఆశ్రమం పొందిన ఉగ్రవాదులు 2025 ఏప్రిల్ 22న కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో క్రూరమైన దాడికి పాల్పడడంతో 26 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ఈ దారుణ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. ఈ సంఘటన నేపధ్యంలో పాకిస్తాన్ చర్యలకు వ్యతిరేకంగా అనేక దేశాలు భారత్‌కు మద్దతుగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రధాని మోడీ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులపై మునుపెన్నడూ లేని విధంగా కఠినమైన చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకుని ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే సంస్థలు, దేశాలపై కఠిన వైఖరితో ఉన్నారన్నారు. అనంతరం గంగాడి కృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ గతంలో జిల్లాలో ఉగ్రవాదుల కదలికల విషయాన్ని, జరిపిన పలు దాడుల అంశాలను గుర్తు చేసి ప్రస్తావించారు. జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులను ఆ దేశానికి వెళ్లాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపధ్యంలో అలాంటి వారందరినీ గుర్తించి తక్షణం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి వాసాల రమేష్, పార్లమెంటు కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, కటకం లోకేష్, వైద రామానుజం, బండ రమణారెడ్డి, లెక్కల వేణుగోపాల్, దండు కొమురయ్య, నాంపల్లి శ్రీనివాస్, సొల్లు అజయ్ వర్మ, ప్రవీణ్, మహిళా నాయకురాలు మామిడి చైతన్య, బండారి గాయత్రి తదితరులున్నారు.

## ఉపాధిహామీ కూలీలు అప్రమత్తంగా ఉండాలి

హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి



ప్రజాపక్షం/జమ్మికుంటః వేసవి ఎండల తీవ్రతలకు ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కూలీలు ఎండ దెబ్బకు గురయ్యే అవకాశముందని, కావున అప్రమత్తంగా ఉండాలని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి అన్నారు. ఈ సంధర్భంగా వావిలాల గ్రామంలోని పెద్ద చెరువు వద్ద పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బపై ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మోహన్ రెడ్డి మాట్లాడుతూ వడదెబ్బ లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వడదెబ్బ నివారణకై ప్రజలు, వివిధ రకాల పనులు చేసే కూలీలు, ప్రయాణికులందరూ రోజుకు 15 గ్లాసుల మంచి నీళ్లు త్రాగాలని, నీరు, పళ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మరసం, ద్రవ పధార్థాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. లేత వర్ణం తెలికైనా తెల్లని కాటన్ దుస్తులు ధరించాలన్నారు. ఉదయం 7 నుంచి 10 గంటల వరకు సాయంత్రం 5 గంటల తర్వాత ఎండలేని సమయంలో పనులు చేసుకోవాలని సూచించారు. పరిశుభ్రతలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి శుభ్రంగా రెండు పూటలా స్నా నం చేయాలన్నారు. మాంసం, మందు, మత్తు పధార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఎండవేడిమికి డీహైడ్రేషన్ కాకుండా ఉండడానికి ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగాలని సూచించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలందరికీ ఓఆర్ఎస్ పాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం రమ, ఆశ కార్యకర్త రమ, ఫీల్డ్ అసిస్టెంట్ కిషన్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్‌డి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చిగుర్ల రాజు



ప్రజాపక్షం/కరీంనగర్ః తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ (టిఆర్ ఎస్‌డి) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కరీంనగర్‌కు చెందిన చిగుర్ల రాజు నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నరాల సత్యనారాయణ నియామక ఉత్తర్వులను సోమవారం హైదరాబాద్‌లో జరిగిన సమా వేశంలో అందజేశారు. అదేవిధంగా టిఆర్ఎస్‌డి పార్టీ పోలిట్ బ్యూరో కమటి సభ్యునిగా నియమించారు. చిగుర్ల రాజు మాట్లాడుతూ టిఆర్ఎస్‌డి పార్టీని రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియమకానికి సహకరించిన పార్టీ వ్యవస్థాపకుడు సత్యనారాయణ తో పాటు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## హైకోర్టు జడ్జి ప్రియదర్శిని మృతికి జెడిఎస్ పార్టీ సంతాపం

ప్రజాపక్షం/జమ్మికుంట : తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి ఎం.జి ప్రియదర్శిని మృతి పట్ల జనతాదళ్ (సెక్యులర్) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా వాసు మాట్లాడుతూ గతంలో సుదీర్ఘ కాలం పాటు కరీంనగర్ జిల్లా జడ్జిగా పనిచేశారని, వారి సేవలు న్యాయవ్యవస్థలో చిరస్మరణీయమని కొనియాడారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## హత్య ప్రయత్నం కేసులో నేరస్తుడి అరెస్ట్



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: కరీంనగర్ పట్టణంలోని సిక్కువాడిలో గత నెల 18న జరిగిన హత్య ప్రయత్నం కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశా రు. సిక్కువాడిలో అమ్మ మెస్‌లో వంట పని చేస్తున్న అన్నమనేని మంజులను ఆమె భర్త అన్నమనేని కొమురయ్య హత్య చేయాలని ప్రయత్నించాడు. హోటల్ లోని పొయ్యిపై ఉన్న వేడి కూరను మంజుల మీద పోయడంతో ఆ మె ముఖం, ఛాతి, వీపు భాగాల్లో తీవ్రం గా కాలిన గాయాలయ్యా యి. హోటల్ యజమాని విజయ్ వెంటనే స్పందించి 108 అంబులెన్స్ ద్వారా మంజులను ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం మంజుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై గుడిపెల్లి రాజన్న కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తులో భాగంగా నిందితుడు అన్నమనేని కొమురయ్యను పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. అనంతరం అతడిని గౌరవ న్యాయస్థానంలో హాజరుపరిచి జైలుకు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొమురయ్యకు మొదటి నుంచి తన భార్యపై అనుమానం ఉండేది. అంతేకాకుండా భార్య మంజుల గతంలో మహిళా పోలీసు స్టేషన్‌లో భర్తపై ఫిర్యాదు చేసింది. దీని కారణంగా కొమురయ్య తన భార్యపై కక్ష పెంచుకుని ఆమెను చంపాలని ప్రయత్నించాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు ఈ కేసుపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతి రైతుకు యూనిక్ ఐడి నెంబర్

మండల వ్యవసాయ అధికారి అనూష

ప్రజాపక్షం/ముత్తారం: ఆధార్ ప్రతి పౌరుడి గుర్తింపు ఉన్నట్లుగానే ప్రతి రైతుకి ఒక విశిష్టమైన 11 అంకెల యూనిక్ ఐడి నెంబర్ ఉండాలని కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని డిజిటలైజేషన్ చేయాలని ఈ ప్రాజెక్టు వచ్చింది.భూమి ఉన్న ప్రతి రైతు భూములకు సంబంధించిన వివరాలతో ఫార్మర్ రిజిస్ట్రీ చేయనున్నారు. ఈ కార్యక్రమం మండలంలోని మైదంబండ మరియు ఖమ్మంపల్లి క్లస్టర్లో ఈరోజు ప్రారంభించడం జరిగింది. ప్రతి రైతు తమ ఆధార్ ,ఆధార్ రిజిస్టర్ మొబైల్, పట్టా పాస్ బుక్ తో తమ యొక్క గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి సంప్రదించి ప్రతి రైతు యూనిక్ ఐడి పొందగలరు తద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు జరుగును.ఈ కార్యక్ర మంలో ఏవో అనూష,ఏఈఓ హారిక, శ్రీలేఖ రైతులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కళాశాలలోనే చేర్పించండి



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : ప్రభుత్వ కళాశాలలోనే ఉత్తమ విద్యా అందుతుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ వాసర వేణి పర్శరాములు అన్నారు. సోమవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా నారాయణపూర్, గజసింగవరం గ్రామాలలో పదిలో ఉత్తీర్ణులైన విద్యార్థులను తమ కళాశాలలతో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరితే ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, స్కాలర్‌షిప్, లైబ్రరి, క్రీడా మైదానం, విశాలమైన తరగతి గదులతో పాటు ఉత్తమ విద్యను అందించే అధ్యపకులు ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో మాదాసు చంద్ర మౌలి, క్యాతం సత్యనారాయణలు ఉన్నారు.

## అక్రమ పాకిస్తానీలను భారత్ నుండి పంపించండి



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : అక్రమ పాకిస్తానీలను భారత్ నుండి వెంటనే పంపించాలని బిజేపి మండల అధ్యక్షులు రాంచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహసీల్థార్ సుజాతకు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విదించిన గడువు పూర్తి అయిన, అక్రమంగా నివసి స్తున్న పాకిస్తాన్‌కు చెందిన వ్యక్తులను గుర్తించి వారిని వెంటనే స్వదేశానికి పంపించాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో పోన్నాల తిరుపతిరెడ్డి, నంది నరేష్, సల్ల సత్యంరెడ్డి, బుగ్గ ప్రదీప్‌రెడ్డి, కిరణ్ నాయక్, గణేష్ తదితరులు పాల్గోన్నారు.

## ఇవిఎం గోదాం తనిఖీ




ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి : జిల్లాలో గల ఈవీఎం గోడౌన్ ను ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సోమవారం తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీ లో భాగంగా ఈవీఎం గోడౌన్ ను అదనపు కలెక్టర్ బి.ఎస్ లత తో కలిసి సందర్శించడం జరిగిందని తెలిపారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, కోరుట్ల ఆర్డిఓ జివాకర్, అర్బన్ తహసిల్దార్ రాంమోహన్, ఎలక్షన్ సూపరింటెండెంట్, తదితరులు పాల్గొన్నారు.

## ఏడు ఖండాల మున్నూరుకాపుల ఐక్యతే మా లక్ష్యం

### వాషింగ్టన్ డిసిలో గ్లోబల్ మున్నూరుకాపు మహాసభ



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : ప్రపంచవ్యాప్తంగా ఉన్న మున్నూరుకాపుల ఐక్యతను లక్ష్యంగా పెట్టుకుని గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ (జిఎంఏ) ఆధ్వర్యంలో ఆగస్టు 30,31 తేదీలలో వాషింగ్టన్ డిసిలో గ్లోబల్ మున్నూరుకాపు మహాసభను ఘనంగా నిర్వహించనున్నట్లు కన్వీనర్ రజనీకాంత్ సంగాని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు ఖండాల మున్నూరుకాపులందరినీ ఒకే వేదికపై తేవడమే ఈ మహాసభ ఉద్దేశ్యమని, ఇది మున్ముందు తమ సంఘటిత శక్తికి నాంది అవుతుందన్నారు. ఈ మహాసభలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న మున్నూరుకాపు కుటుంబాలు, నాయకులు, సంఘ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారని పేర్కొన్నారు. అనంతరం మహాసభ పోస్టర్‌ను కరీంనగర్ వీ పార్కు హోటల్‌లో తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ పటేల్, కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి పురమల్ల శ్రీనివాస్ పటేల్, మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మ ణ్ పటేల్, ప్రముఖ వైద్యుడు డాక్టర్ రాజ్‌కుమార్, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, హోటల్ నిర్వాహకులు ప్రకాష్, మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు వంగల రమేష్‌లు ఘనంగా ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహాసభ మన సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఇది మున్నూరుకాపు చరిత్రలో ఒక విశిష్ట ఘట్ట ంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు నాయకులు పాల్గొన్నారు.

## మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### ఎకరానికి 50 వేల నష్టపరిహారం ఇవ్వాలి

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి



ప్రజాపక్షం/చిగురుమామిడి : అకాల వర్షాలకు మామిడి తోటల కాయలు నేలరాలి రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, కొనుగోలు సెంటర్ల వద్ద ఉన్న వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన తూకం వేసి తరలించాలని, బాధిత రైతులను తక్షణమే ఆదుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం, గునుకులపల్లె, గాడిరెడ్డిపల్లె తదితర గ్రామాల్లో ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న మామిడితోటలను, తడిసిన వరి ధాన్యాన్ని, మొక్కజొన్న పంటలను బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో పరిశీలించి బాధిత రైతులకు ధైర్యం చెప్పారు. పంట చేతికి వచ్చే సమయంలో మామిడి రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గాలివాన భీభత్సం సృష్టించిందని, దీంతో పలు గ్రామాల్లోని విద్యుత్ స్థంబాలు విరిగోపోయాయని, ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని గుర్తు చేశారు. ముదిమాణిక్యం గ్రామంలో జక్కుల రవి, జక్కుల మహేష్‌లకు చెందిన దాదాపు 10 ఎకరాల మామిడి తోటలో కాయలు గాలివానకు పూర్తిగా నేలరాలాయి. బాధిత రైతులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మామిడి అంజయ్యలు పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం నష్టపోయిన మామిడి రైతులకు ఎకరానికి రూ.50 వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు సెంటర్ల వద్ద ఉన్న వరిధాన్యాన్ని వెంటనే తూకం వేసి తరలించాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, తాజా మాజీ సర్పంచులు జక్కుల రవీందర్, సన్నీల్ల వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్‌లు అన్నాడి మల్లిఖార్జున్ రెడ్డి, అన్నాడి నరసింహారెడ్డి, గ్రామశాఖల అధ్యక్షులు బోయిని రమేష్, కల్వాల సంపత్‌రెడ్డి, చెప్యాల నారాయణరెడ్డి, బండి అంజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య తదితరులున్నారు.

## రాజన్నను దర్శించుకున్న సింగర్ మానుకోట ప్రసాద్



ప్రజాపక్షం/ వేములవాడ: వేములవాడ రాజన్నను సోమవారం సింగర్ మానుకోట ప్రసాద్ దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనం తర్వాత నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. సింగర్ మానుకోట ప్రసాద్ మాట్లాడుతూ.స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని, తెలంగాణలో ఏ ప్రాంతంలో ఏ ఇంట్లో పనులు మొదలు పెట్టాలన్న వేములవాడ రాజన్నను దర్శించుకొని మొదలు పెట్టడం అనవాయితీగా వస్తుందని చెప్పారు.చాలా సార్లు స్వామివారిని దర్శించుకోవడం జరిగిందని అన్నారు. త్వరలోనే వేములవాడ రాజన్న గుడిపై,రాజన్నపై కొత్త సాంగ్ తో మీ ముందుకు వస్తున్నానని పేర్కొన్నారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### గునుకుల దేవేందర్ రెడ్డి



ప్రజాపక్షం/వీర్నపల్లి: ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని బిజేపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గునుకుల దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారని, ఆదివారం కురిసిన వర్షంతో సంచులలో నింపిన వడ్లు తడిసిపోయి, వడ్ల కుప్పలపై కప్పిన కవర్లు చినిగిపోయాయని తెలిపారు. పది రోజుల క్రితం రైతులు చేసిన రాస్తారోకోతో కొనుగోళ్లు వేగంగా జరుపుతామని మాట ఇచ్చిన అధికారులు, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ప్రతి రోజు రెండు నుండి మూడు లారీలు పంపిస్తామని చెప్పినప్పటికి, రోజు ఒక లారీ కూడా సరిగా రావడం లేదని అన్నారు. ప్రతి రోజు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి వడ్ల కొనుగోళ్లు వేగంగా జరిగేలా చర్యలు చేపాట్టాలని, లేని పక్షంలో రైతుల అందరితో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## డిప్లొమా కోర్సులో ప్రవేశం దరఖాస్తు చేసుకోవాలి

### - జిల్లా సంక్షేమ అధికారి పి.వేణు గోపాల్ రావు

ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్ : మే 20 లోపు అర్హత పరీక్ష లేకుండా శ్రీమతి దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళ టెక్నికల్ శిక్షణా సంస్థలో డిప్లోమా కోర్సులో ప్రవేశం కొరకు అనాథ, నిరుపేద బాలికలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి పి.వేణు గోపాల్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీమతి దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వమహిళ టెక్నికల్ శిక్షణా సంస్థ, హైదరాబాద్ నందు పాలిటెక్నిక్ డిప్లమో కోర్సులకు 20252026 విద్యా సంవత్సరానికి గానూ పదవ తరగతి పూర్తి చేసినటువంటి తల్లిదండ్రులు కోల్పోయిన ( అనాథ ) బాలికలు , తల్లి గానీ, తండ్రిని కోల్పోయిన బాలికలు (పాక్షిక అనాథ), నిరుపేద బాలికలకు ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా నేరుగా పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని, 3 సంవత్సరాల పాటు డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్,డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ , డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్,డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు.ఆసక్తి, అర్హత గల బాలికలు కుల, ఆదాయ (అనాథ బాలికలకు అవసరం లేదు ), మరణ ధృవీకరణ పత్రములు (అనాథ బాలికలకు మాత్రమే) బోనా ఫైడ్ స్టడీ సర్టిఫికేట్, రెండు పాస్ పోర్ట్ సైజు ఫొటోలతో దరఖాస్తు ఫారం నకు సంబంధిత ధృవపత్రాలను జతచేసి పెద్దపల్లి పట్టణం లోని బాల రక్షా భవన్ కార్యాలయంలో మే 20 వ తేది లోగా దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు 9032427241 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి పి.వేణు గోపాల్ రావు ఆ ప్రకటనలో తెలిపారు.

## ఇడిసి సెంటర్‌లో పని చేసేందుకు దరఖాస్తులు

### - డిఐసి జనరల్ మేనేజర్ ఎ.కీర్తి కాంత్

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : మే 10 లోపు ఈ.డి.సి సెంటర్ నందు పని చేసేందుకు ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని డి.ఐ.సి జనరల్ మేనేజర్ ఏ. కీర్తి కాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలి పారు.ప్రపంచ బ్యాంకు మద్దతుతో తెలంగాణ ప్రభుత్వం ర్యాంప్ కార్యక్రమం క్రింద జిల్లా ఇండస్ట్రీస్ సెంటర్ వద్ద ఎంటర్ ప్రైజ్ డెవలప్మెంట్ సెంటర్ (ఈ.డీ.సి) లను ఏర్పాటు చేస్తుందని, ఈ.డి.సి సెంటర్లు చిన్న సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమల మార్కెట్ పెంపు, రుణాల సమీకరణ, అభివృద్ధి కి తోడ్పాటును అందిస్తాయని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలలో ఏర్పాటు చేసే ఈ.డి.సి కేంద్రాల వద్ద ఒక మేనేజర్, ఒక అసిస్టెంట్ మేనేజర్ లను నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుని దరఖాస్తులను ఆహ్వానిస్తుందని, గ్రాడ్యుయేషన్ లేదా పోస్ట్ గ్రాడ్యుయేషన్ మేనేజ్మెంట్ లేదా ఇంజనీరింగ్ బ్యాక్ గ్రౌండ్ తో పూర్తి చేసుకున్న అభ్యర్థులు మే 10 లోగా తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఇతర వివరాల కోసం www.nimsme .gov.in అనే వెబ్ సైట్ లేదా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని రూమ్ నెంబర్ 231 లో గల జనరల్ మేనేజర్, డి.ఐ.సి కార్యాలయాన్ని సందర్శించాలని ఏ. కీర్తి కాంత్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పార్టీ నిర్మాణంతో పాటు కార్యకర్తలను కాపాడుకుంటాం

### -పీసీసీ పరిశీలకులు ఖాజా ఫక్రుద్దిన్, చైతన్య కృష్ణారెడ్డి

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: పార్టీ నిర్మాణంతో పాటు కార్యకర్తలను కాపాడుకుంటామని ఇది ఏఐసీసీ ఇచ్చిన సందేశం అని పీసీసీ పరిశీలకులు ఖాజా ఫక్రుద్దిన్, చైతన్య కృష్ణారెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంలోని లక్ష్మి మల్లారెడ్డి కన్వేన్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన మూడు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గోని వారు మాట్లాడారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ, మండల , జిల్లా అధ్యక్షులను కొత్తవారిని ఎంపిక చేయడమే తమ బాధ్యత అని, మండల కమిటీలు పూర్తి కాగానే జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతోపాటు గంభీరావుపేట, వీర్నపల్లి మండలాల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఎండి హమీద్, భూత శ్రీనివాస్ తో పాటు ఆయా మండలాల మర్కెట్ కమిటీ చైర్మన్‌లు సబీరా భేగం, కొమిరిశెట్టి విజయ, రాములు నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు హరిలాల్, మైనార్టి సెల్ అధ్యక్షులు సాహెబ్, జిల్లా నాయకులు వంగ గిరిధర్‌రెడ్డి, షేక్ గౌస్, రాంరెడ్డి, నేవూరి వెంకట్‌రెడ్డి, దొమ్మాటి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిపై ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్లను తొలగించాలని వినతి పత్రం అందజేత

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్ల పల్లి మండల కేంద్రంలోని ,5 వ వార్డులోని చైతన్య నగర్ కాలనీలో ,నివాసం ఉంటున్న మహిళలు ,తమ ఇండ్లపై ఉన్న విద్యుత్ తీయగ లనుతొలగించాలని సోమవారం రోజు విద్యుత్ ఏఈ రాకేష్ కు వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సబ్ స్టేషన్ నుండి వెనుగుమట్లకు వెళ్లే 11 కె.వి విద్యుత్ లైన్, ఆదివారం ఉదయం పది గంటల ప్రాంతంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తెగి అక్కడ నివాసం ఉంటున్న అక్కినపల్లి రుక్కవ్వ అన్న ఇంటి ముందు పడటంతో అక్కడే పా ర్కింగ్ చేసిన టాటా మ్యాజిక్ ప్యాసింజర్ ,స్కూ టీ వాహనాలు పూర్తిగా కాలిపోయాయి .పక్కనే ఆరబోసిన మొక్కజొన్న కంకులు కూడా కాలి పోయాయి.అదృష్ట వశాత్తు ప్రాణ నష్టమేమి జరగలేదు. ఇలాంటి సంఘటన గతంలో కూడా రెండుసార్లు తీగలు తెగిపడ్డాయని కాలనీవాసులు తెలిపారు.ఇలాంటి సంఘట నలు జరగకుండా ఇండ్ల పైనున్న 11 కెవి విద్యుత్ తీగల కు సంబంధించిన స్తంభాలను తొలగించవలసిందిగా చైతన్య నగర్ ప్రజలం దరూ కలిసి విద్యుత్ ఏఈ కి వినతి పత్రం అందజేయడం జరిగింది .విద్యుత్ ఏఈ రాకేష్ సానుకూలంగా స్పందించి విద్యుత్ లైన్ వేరే చోటికి షిఫ్ట్ చేస్తానని ఈ విషయాన్ని పై అధికా రులకు పంపిస్తానని చెప్పడం జరిగింది.

# ఘనంగా కామ్రేడ్ కారల్ మార్క్స్ 207వ జయంతి




**ప్రజాపక్షం/ వేములవాడ :** వేములవాడ పట్టణంలోని గుమ్మి పుల్లయ్య భవన్లో సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి.రాములు ఆధ్వర్యంలో సోమవారం కామ్రేడ్ కారల్ మార్క్స్ 207 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు.కారల్ మార్క్స్ 1818 మే 5 న జర్మనీలో పుట్టి తన మరణం వరకు అనగా 1883 మార్చ్ 14, తన 64 వ ఏటి వరకు, పుట్టింది పేదరికం లో ఐనా తాను నమ్మిన సిద్ధాంతం,విలువల కోసం, ప్రజాస్వామ్యం కోసం,కార్మిక హక్కుల కోసం ఆయన ఎన్నో రచ నలు,వ్యాసాలు,ది క్యాపిటల్ పుస్తక రచనలు పెట్టుబడి దారి విధానాలకు నిరసనగా, కార్మిక లోకాన్ని నవ చేతనం వైపు నడిపించారని,ప్రజాస్వామ్య దేశాలకు ఆయన సిద్ధాంతాలు ప్రామాణికం అని ఆయన రచనల మూలంగా పెట్టుబడిదారుల నిర్బంధాలకు తాళలేక దేశాలు ప్రయాణం చేయాల్సి వచ్చింది,ఆయన రచనలు ఎంగేల్స్ కృషి వల్ల విస్తృత ప్రచారం జరిగాయని, రష్యా లో మొట్టమొదటి ప్రజాస్వామ్య దేశంగా ఆవిర్భావం జరగడానికి కార్ల్ మార్క్స్ సిద్ధాంతాలే ప్రామాణికం అని అన్నారు.ఆయన ఆశయాలు కొనసాగిస్తామని పిలుపి చ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్య క్షులు అజ్జ.వేణు, కే వి.అనసూర్య, పండుగ.పోచమల్లు, కోకాపెల్లి.శాంత, పండుగ.చంద్రయ్య, విక్రమ్, శేఖర్, పరెపెల్లి.లచ్చయ్య పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే – బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు



జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జిల్లాలో ప్రతి సోమ వారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా, సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలిం చారు.ఈ సంద ర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశిం చారు.ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడు తూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరి ష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందు పరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# యశ్వంత్‌రావుపేట ఎస్‌సిలో కాలనిలో బోర్ వేపించిన విప్

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంత్ రావు పెట్ గ్రామం లో ఎస్సీ కాలనీ లో త్రాగే నీటి సమస్య ఉందని బోర్ వేపించగలరని కాలనీ వాసులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు విన్నవించగా వెంటనే స్పందించి బోర్ వేయించారు. సోమవారం హాండ్ పంప్ సెట్ అమర్చి ఈ సందర్బంగా బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ కొబ్బరికాయ కొట్టి బోర్ పంపును ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆ కాలనీ వాసులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ తాండ్ర సత్యనారాయణ రావు, ఉరిమిట్ల సంతోష్, సమీద్, బండారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బొల్లి శేఖర్‌కు శ్రామికశక్తి అవార్డు

అభినంధించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం జగిత్యాల జిల్లా అధ్యక్షులు బొల్లి శేఖర్ కు కార్మిక శక్తి అవార్డు వరించింది.ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో ఈ అవార్డు ను శేఖర్ కాంగ్రెస్ నేతలు అందించారు.సోమవారం జగిత్యాల ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి బొల్లి శేఖర్‌ను అభిందించారు. కాంగ్రెస్ నాయకులు బింగి రవి, గుండా మధు,తదితరులు న్నారు.

# హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం

✻ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని కాంగ్రెస్ అంటేనే ప్రజలు విసుగు చెందే పరిస్థితి రాష్ట్రంలో తలె త్తిందని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మంది రంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి , సియం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మండల వ్యాప్తంగా పలువురు లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. పదేళ్ల కాలంలో అభివృద్ధి దిశలో పరుగెత్తిన రాష్ట్రం నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభు త్వంలో ఏడాదిన్నర కాలంలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి పనిచేస్తుందని అన్నారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిందని అన్నారు. 69,08,004 లక్షల కళ్యాణ లక్ష్మి చెక్కులను, 20 మందికి 7,60,000 సియంఆర్ఎఫ్ లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్ర మంలో తహశీల్దార్ వీర్ సింగ్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ రాజేష్, వివిధ గ్రామాల లబ్దిదారులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణా శిబిరం ఏర్పాటు

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో 6 నుండి 9వ తరగతి విద్యార్థులకు ప్రాథమిక నైపుణ్యాలను మెరు గుపరిచేందుకు ఏర్పాటు చేసిన వేసవి శిక్షణా తరగతుల శిబిరాన్ని సోమవారం ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తన సతీమణీ కాంతామణి తో కలిసి ప్రారంభిం చారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో యంగ్ఇండియా వారిచే నిర్వహి స్తున్న ఈ శిక్షణ కాలంలో విద్యార్థులకు గణితం, స్పోకెన్ ఇంగ్లీష్, విజ్ఞన శా స్త్రం, నైతిక సామాజిక విలువలు, చిత్రలేఖనం తదితర అంశాలపై పరిజ్ఞానాన్ని కల్పించేందుకు నిపుణులైన ఉపాధ్యాయు లచే శిక్షణ అందించనున్నట్లు మండల విద్యాధికారి ఎస్. సీతాలక్ష్మి తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచోదన్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ఫ్రీ సమ్మర్ క్యాంప్‌ను ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ నెల 5 నుండి జూన్ 6 వరకు యోగా, ఫిట్‌నెస్, మెడిటేషన్, లైఫ్ స్కిల్స్ అంశాలపై శిక్షణ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# తూకం వేసిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలి

ఏఎంసీ చైర్మన్ బీమా సంతోష్



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమ శాతం రాగానే కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఏఎంసి చైర్మన్ ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్ నిర్వా హకులకు సూచించారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని దమ్మన్నపేట ,ఆత్మకూర్ ,లక్ష్మీ పూర్ గ్రామాల్లో చందోలి ,నంచర్ల సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్ సోమవారం రోజు సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు .ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు పలు సూచనలు చేశారు .తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని సీరియల్ ప్రకారం తూకం వేయాలని అన్నారు .వాతావరణ పరిస్థితుల్లో వచ్చిన మార్పుల వల్ల అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నందున ,తూకం వేసిన ధాన్యం వస్తాలని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని సెంటర్ నిర్వాహకులకు తెలిపారు .వీరి వెంట స్థానిక నాయకులు గడప రవి ,సంగేమ్ తిరుపతి ,కొమురయ్య ,మహేష్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు .

# జగిత్యాలలో భూకంపం

**ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధి :** జగిత్యాల పట్ట ణంతోపాటు పరిసర ప్రాంతాల్లోసోమవారం సా యంత్రం భూకంపం సంబవించింది. సాయ ంత్రం 6.50 నిమిషాల్లో భూమి 10 సెకన్ల పాటు కంపించింది. దీంతో ప్రజలు ఆందోళన గురై ఇండ్ల నుండి బయటికి వచ్చారు.పెద్ద శబ్దం తో భూమీ కంపించగా కింద కూర్చున్న వ్యక్తుల కు వైబ్రేషన్స్ రాగ భయాందోళనలకు గురయ్యారు. ప్రజలుపర గులు తీశారు.భూకంపంతో పాటు ఏదో శబ్దం కూ డా వినపడినట్టు స్థానికులు తెలిపారు. పూర్తి వివ రాలు తెలియాల్సి ఉంది.

# పశుగ్రాసం అందజేత

**ప్రజాపక్షం/ధర్మపురి :** ప్రముఖ పుణ్యక్షేత్రం వే ములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశా లకు జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం గాదెపల్లి గ్రామానికి చెందిన వెలుగు శేఖర్ సోమవారం పశుగ్రాసం అందజేశారు. గత రెండేళ్లుగా పశుగ్రా సాన్ని అందిస్తున్న శేఖర్ సోమవారం రూ.లు 10వేల విలువ గల 101 గడ్డి కట్టలను గోశాలకు తీసుకెళ్లి అందజేశారు.

# మహా వృక్షాలను నరికి వేస్తున్న బాధ్యులపై చర్యలేవి

- పర్యావరణ ప్రేమికుడు డా,ప్రకృతి ప్రకాష్



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా రాజారం కరీంనగర్ వెళ్లే మెయిన్ రోడ్ లో గుట్టు చప్పుడు కాకుండా రాత్రికి రాత్రులులే నెల రోజులుగా భారీ వృక్షాలను మాయం చేస్తున్నారనీ పర్యావరణ ప్రేమికుడు డా. ప్రకృతి ప్రకాష్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వృక్షాల పందిరిలా ఉన్న రాజారం మెయిన్ రోడ్డు నేడు బారి వృక్షాల నరికివేతలతో దిన దినం మోడులా మారుతుందని ఇండ్ల స్థలాలకు అడ్డుగా ఉన్నాయని నరికివేస్తున్నారా లేక కలప వ్యాపారులు నరుకుతున్నారా, ఇండ్లకు అడ్డువస్తే అడ్డువచ్చిన కొమ్మలను తొలగించాలి కానీ పూర్తిగా బారి వృక్షాన్ని తొలగిస్తున్నారని,బాధ్యులను అరెస్ట్ చేసి జైలుకు పంపాలని, పోలీసు,పారెస్ట్ అధికారులను, జిల్లా కలెక్టర్ ను కోరారు. నరికిన వృక్ష కలపను ఎవరు తీసుకు వెళ్లారని సిసి కెమెరాల ద్వారా పట్టుకొని చర్యలు తీసుకోవాలన్నారు నెల రోజులుగా భారీ వృక్షాలను మెయిన్ రోడ్ లో నరికి వేసిన దృశ్యాలను చూస్తున్న అధికారులు ఇప్పటివరకు బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. చెట్లను నరకడమే కాకుండా చెట్ల స్థలాల్లోనే నిప్పు పెట్టి చెట్లను చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై తక్షణమే ఫారెస్ట్ అధికారులు బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

## రైతులందరూ తమ వివరాలు నమోదు చేసుకోవాలి

**ప్రజాపక్షం/ కౌటాల:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కార్యక్రమం ఫార్మర్ రిజిస్ట్రీ సోమవారం నుంచి గుడ్లబోరి రైతు వేదికలో రైతుల వివరాలు నమోదు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఎం కిసాన్ పథకం డబ్బులు వచ్చే రైతులందరూ కూడా ఈ రైతు రిజిస్ట్రీ కార్యక్రమంలో తమరి వివరాలు నమోదు చేసుకొని కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే రైతు సంక్షేమ పథకాలు ఇక మీదట రైతు గుర్తింపు కార్డుల ద్వారానే ఇచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ రైతు వివరాల నమోదు కార్యక్రమం ఈనెల 31 తారీకు వరకు ఉంటుందని తెలిపారు. రైతులు తమ వెంట పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ క్డా జిరాక్స్, ఆధార్‌కు అనుసంధానం అయిన సెల్ ఫోన్ తీసుకుని రావాలని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి చౌదరి అంజన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో వైద్య శిబిరం

**ప్రజాపక్షం/ వాంకిడి:** వాంకిడి మండలం కేడేగాం, సల్పలగూడలో సోమవారం వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆరోగ్య మండల విస్తీర్ణ అధికారి రవిదాస్ మాట్లాడుతూ వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు ఎండలు ముదురుతున్న దృశ్య ప్రతీ ఒక్కరు ఉదయం 10 గంటల లోపు సాయంత్రం 5గంటల తర్వాత బయట పనులకు వెళ్లాలని, ఒక వేళ అత్యవసరంగా వెళ్లాల్సి వస్తే తలకు టోపి, గొడుగు, కాళ్లకు పాదరక్షలు ధరించాలని అన్నారు. జ్వరంతో ఉన్న 14 మందికి రక్తన మూనాలు సేకరించి, ముందు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి రత్నమాల, ఎన్‌ఎం సునిత, ఆశ కార్యకర్తుల, తదితరులు పాల్గొన్నారు.

## భారీ ఈదురు గాలులకు చెట్లు విరిగి ఇల్లు ధ్వంసం

**ప్రజాపక్షం/మందమర్రి:** మందమర్రి పట్టణ స్థానిక కేకే 5 ఫిల్టర్ బెడ్ ప్రాంతంలో రాత్రి వీచిన భారీ ఈదురుగాలులకు వర్షానికి భానోత్ కుమార్ కమల యొక్క ఇల్లు మీద పెట్ట చెట్టు వేరుతో విరిగి పడడంతో ఇల్లు రేకులు గోడలు పూర్తిగా ధ్వంసం అయింది. స్థానిక మందమర్రి పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకుడు రాయబారపు కిరణ్ సంఘటన స్థలాన్ని పరిశీలించి వెంటనే నష్టపరిహారంకు సంబంధించి వివరాలు సేకరించి ఆర్థికంగా నష్టపరిహారం ఇవ్వడానికి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా కృషిచేసిన నాయకులు రాయబారపు కిరణ్, పెద్దిరాజు, సురేందర్, రవి కిరణ్, మహేష్, సతీష్‌లకు నష్టపరిహారం కుటుంబం వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కంగ్రెస్ నాయకుడు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ వర్షాల కారణంగా శిథిలావస్థలో ఉన్న ఇండ్లు ఉన్నవారు తగు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## డిగ్రీలో ప్రవేశాలకు దోస్త్ నోటిఫికేషన్ విడుదల

**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్:** ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు డిగ్రీలో చేరడానికి ఈనెల 21 లోపు దోస్త్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె. శ్రీదేవి తెలిపారు. విద్యార్థులు కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉచిత సేవా కేంద్రం నుంచి గాని, లేదా ఏదైనా మీ సేవా కేంద్రం నుంచి గాని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు సమయంలో విద్యార్థులకు ఏమైనా సాంకేతిక ఇబ్బందులు ఎదురైతే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు. ప్రస్తుతం డిగ్రీ ప్రవేశాలకు సంబంధించి మొదటి విడత ప్రవేశాలు ఈనెల 3 నుంచి మొదలైనట్లు తెలిపారు. కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఎ, బి.కాం (కంప్యూటర్స్), బిఎస్‌సి, (జనరల్), బిఎస్‌సి కంప్యూటర్స్, బిజడ్‌సి గ్రూపులలో మొత్తం 840 సీట్లు అందుబాటులో ఉన్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. నెట్, పిహెచ్‌డి లాంటి ఉన్నత విద్యార్హతతలు కలిగిన అధ్యాపకులు, విశాలమైన తరగతి గదులు, అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌తో పాటు అన్ని తరగతి గదులలో డిజిటల్ బోర్డుల ద్వారా విద్యాబోధన చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పిఎం ష పథకం కింద ఎంపికైనందున త్వరలో మరిన్ని ఆధునాతన తరగతి గదులు అందుబాటులోకి రానున్నటుల తెలిపారు. కావున కుమురం భీం జిల్లాలోని విద్యార్థులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 701367011 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన పాత్రికేయులు



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** మంచిర్యాల జిల్లాలోని పరిసర ప్రాంతాల పేద ప్రజలకు వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ఈనెల 4వ తేదీన నస్పూర్, శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన రేనే హాస్పిటల్ ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం కావడంతో ఆ పాత్రికేయుల కృషి ఎంతో విలువైనదని రేనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్ ప్రొఫేసర్ డాక్టర్ బంగారి స్వామి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం నస్పూర్, శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు భూపతి రవి, కొండ శ్రీనివాస్‌లతో పాటు పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైద్య శిబిరానికి చేసిన సౌకర్యవంతమైన ఏర్పాట్లు శిబిరం విజయవంతం కావడానికి ఎంతో దోహదపడ్డాయని పేర్కొన్నారు. మండు వేసవిలో కూడా మా వైద్యులకు , సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేసిన ఏర్పాట్లకు రుణపడి ఉన్నామన్నారు. ఈ వైద్య శిబిరానికి అనూహ్య స్పందన రావడానికి, అతి తక్కువ సమయంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్‌ను ఆహ్వానించి ప్రత్యేక వన్నె తీసుకువచ్చారని కొనియాడారు. ముఖ్యంగా మా సిబ్బందికి మీరిచ్చిన సహకారం మరువలేనిది, రాబోయే రోజుల్లో మీరు చేసే ప్రతీ వైద్య సేవా కార్యక్రమాఓల్ల మేము మీ వెన్నంటి ఉంటామని హామీ ఇచ్చారు. ఎటువంటి ఆరోగ్య సేవ కార్యక్రమాలకైనా మా రెనే హాస్పిటల్ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు.

## ఎస్‌డిఎఫ్ నిధులతో మంచినీరు రోడ్డు సౌకర్యం



**ప్రజాపక్షం/ మందమర్రి:** చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు అభివృద్ధి పనుల్లో భాగంగా సోమవారం ఎస్డిఫ్ నిధులతో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ ఎంఎల్ఏ వివేక్ వెంకటస్వామి మందమర్రి పట్టణ 24 వార్డుల్లో ఉన్న సమ్యలను స్వయంగా తెలుసుకుని వివిధ వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు చేయించడం జరుగుతుందని, ప్రతీ వార్డులో మంచినీరు సౌకర్యం డ్రైన్స్ తో కూడిన రోడ్లను చేపిస్తామని చెప్పారు. దీనిలో భాగంగా 21వార్డులో ఎస్డిఫ్ నిధులు ఆరు లక్షల రూపాయలతో పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ మైనారీటి అధ్యక్షుడు ఎండి జమీల్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి ఎండి సుకుర్, రాచర్ల రవి, తుంగపిండి విజయ్, బండి శంకర్ గౌడ్, బుర్ర ఆంజనేయులు గౌడ్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సొత్తు ఉదయ్, రావుల శ్రీనివాస్, ఆలం శంకర్, కొత్తపల్లి రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంపు ప్రారంభం



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్:** కాగజ్‌నగర్ పట్టణంలో ఆదర్శనగర్‌లోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో స్వశోధన ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కరుణాకరన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంపు సోమవారం ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా బిజెపి సీనియర్ ణాయకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు మే 5వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ వరకు నిర్వహించే వర్చువల్ శిక్షణ తరగతులు విద్యార్థులు సద్వినియోగపరచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్వశోధన్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ కుమ్మ, వెంకట్, ప్రబంధకారిణి సభ్యులు , జిల్లా సభ్యులు, ప్రధానార్యులు, ఎ.శ్రీనివాణి, ద్వారకానగర్ ప్రధానార్యులు, హితైషులు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత



**ప్రజాపక్షం/నందిపేట్:** నందిపేట్ మండల కేంద్రానికి చెందిన రాములు అనారోగ్యంతో బాధపడుతుండడంతో సోమవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంద మహిపాల్ ముఖ్యమంత్రి సహాయనిధి కి చెందిన రూ. 40 వేల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నిఖిల్, నాగరాజు, జమీల్, చిన్నయ్య, శ్రావణ్ తదితరులు ఉన్నారు.

## శ్రీవారి సేవలో సింగరేణి కార్మికులు



**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి సేవకు తరలి వెళ్లిన సింగరేణి కార్మికులు. కరీంనగర్ లోని గోవిందపతి శ్రీవారి సేవ ఫౌండర్ గోవిందపతి శీనన్న ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు దొమ్మటి విజయ్ కుమార్, రాజేందర్, స్పందన, సత్య ప్రసాద్, నరేష్, శ్రీనివాస్, మోహన్‌లు ప్రతీ సంవత్సం 28/04 నుంచి 05/05/25 వరకు భక్తి శ్రద్ధలతో శ్రీవారి సేవలో మునిగిపోతున్నారు. దేశం, రాష్ట్రం శష్యశ్యామలంగా, సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వారు ప్రతీ సంవత్సరం శ్రీవారి సేవలో వేడుకుంటున్నట్లు తెలిపారు.

## ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతాం



**ప్రజాపక్షం/చెన్నూరు :** తమ తోటి యువ నాయకుల సహకారంతో ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని చెన్నూరు నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి జాడి రాజేందర్ అన్నారు. సోమవారం రోజున పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో రాజేందర్ నానమ్మ, తాతయ్యల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్ర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సిఐ దేవేందర్ రావు హాజరై ప్రారంభించారు. అనంతరం రాజేందర్ మాట్లాడు, చుట్టు పక్కల గ్రామాల నుండి వస్తున్న ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్ర ఏర్పాటు చేశామని, తోటి మిత్రులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులత సహకారంతో చలివేంద్రం నిర్వహించేందుకు ముందుకు వచ్చినట్లు రాజేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదానం.. మరొకరికి ప్రాణదానం

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:** మానవతా దృక్పథంతో మనం చేసే రక్తదానం భవిష్యత్తులో మరొకరికి ప్రాణదానం అవుతుందని బిఆర్ఎస్ నాయకులు ఎండి రఫి ఖాన్ అన్నారు. సోమవారం ఆయన తన 40వ జన్మదినాన్ని పురస్కరించుకొని స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రైవేటు పాఠశాలల సంఘం అధ్యక్షుడు మైదం రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి స్పందన వచ్చిందని, సుమారు 40 మంది యువకులు ఇందులో పాల్గొన్నారని తెలిపారు. ఈ క్యాక్రమంలో పాల్గొన్న వారికి అభినందనలు తెలుపుతూ ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం అందరికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నరసయ్య, విజయ్, తలసేమియా సికిల్ సెల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కాసర్ల శ్రీనివాస్, రెడ్ క్రాస్ సొసైటి సిబ్బంది పాల్గొన్నారు.

## నిధుల మంజూరుకు ఎంపికి వినతి

**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ కాలనీలో గల మూడవ వార్డులో వాల్మీకి కమ్యూనిటీ భవన నిర్మాణం కొరకు ఎంపీ నిధులు మంజూరు చేయాలని భారతీయ జనతా పార్టీ నాయకుడు పెరిక వెంకటేష్ సోమవారం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్‌ను కలిసి వినతి పత్రం అందచేశారు. శక్కర్ నగర్ కాలనీలోని వివిధ సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎంపీ ధర్మపురి అర్వింద్ సానుకూలంగా స్పందించి వాల్మీకి కమ్యూనిటీ భవన నిర్మాణం కొరకు ఎంపీ నిధుల నుంచి 5లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారని భారతీయ జనతా పార్టీ నాయకుడు వెంకటేష్ తెలిపారు.

# అక్రమ చొరబాటుదారులను తరిమి వేయాలి..



ప్రజాపక్షం/బైంసా: జమ్ము కాశ్మీర్ లోని పహల్గంలో ఏప్రిల్ 22న అమాయక పౌరులకు దారుణంగా ఉగ్ర వాదులు చంపారని,ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా మన ప్రాంతంలో అక్రమ చోర బాటుదారు లుంటే వారిని తక్షణమే పంపించాలని బిజెపి ముధోల్ నియోజకవర్గ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్ డిమాండ్ చేశారు.సోమవారం బైంసా పట్టణ బిజెపి అధ్యక్షుడు రావుల రాము,మండల అధ్యక్షురాలు సిరం సుష్మారెడ్డి ఆధ్వర్యంలో బైంసా తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ అశోక్ కు వినతి పత్రం అందిం చిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులపై మునుపెన్నడు లేని విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అధికా రులు తక్షణ చర్యలు తీసుకోకపోతే తామే రోహింగ్యా లను,అక్రమ చోరబాటు దారులను పట్టుకుంటామ న్నారు.రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.పాస్ పోర్టులను,వీసాలను గుర్తించి సస్పెండ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్ర మంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎనపోతుల మల్లేష్,భూమేష్,మాజీ కౌన్సిలర్ల రావుల పోశెట్టి,కపిల్,సాహెబ్ రావ్,పిఎసిఎస్ డైరెక్టర్ వడ్నప్ శ్రీనివాస్ నాయకులు బండారి దిలీప్,కాసరోళ్ల ప్రవీణ్,హన్మండ్లు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట లింగురాం,బైంసా మండల నాయకులు సాయి నాథ్,సోనారి యోగేష్,ఆకాష్,మహేందర్,నాగన్న తది తరులు పాల్గొన్నారు.

## జొన్న లేపతిని మూడు లేగ దూడలు మృతి..



ప్రజాపక్షం/దిలా-వర్‌పూర్: నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలోని మాడేగం గ్రామానికి చెందిన పులిండ్ల విజయ్ అనే రైతుకు చెందినన మూడు లేక దూడలు సోమవారం మృతి చెందాయి.రైతు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రోజు మాదిరిగానే మేత మేయడానికి వెళ్లాయి.లేగ దూడలు గ్రామంలోని జొన్న లేపను తినడం తో పశువుల నోటు నుంచి తెల్లగా బురుసు రావడంతో దిలావర్‌పూర్ మండల వెటర్నరీ అసిస్టెంట్ డాక్టర్ విజయ్ కు సమాచారం ఇవ్వడంతో చికిత్స చేస్తుండగానే చనిపోయానని తెలిపారు.ఒక్కొక్క లేక దూడ 30 వేయిలు పైగా ఉంటుందని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రజా సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి

ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్: జిల్లా పోలీసు క్యాంప్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల రోజును నిర్వహించడం జరుగుతుందని ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు.దూర ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను వెంటనే జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలను జారీ చేశారు.ప్రజా సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు.ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించినప్పుడే పోలీసుల పట్ల ఉన్న గౌరవం పతక స్థాయికి చేరుకుంటుందని,ప్రజలలో పోలీసుల పై నమ్మకం,కీర్తి ప్రతిష్టలు పెంపొందించబడతాయని తెలిపారు.సుదూర ప్రాంతాల ఫిర్యాదుదరారులు జిల్లా పోలీసు కార్యాలయానికి చేరుకోలేని వారు మెసేజ్ యువర్ ఎస్పి కార్యక్రమంలో ద్వారా 8712659599 నంబర్కు వాట్స్ అప్ ద్వారా సంప్రదించాలని తెలిపారు.

## కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి తరలిరండి



ప్రజాపక్షం/ముధోల్: నేడు (మంగళవారం) నియోజకవర్గంలోని బైంసా కేంద్రంలో జరిగే కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశానికి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పదాధికారులు,కార్యకర్తలు,పార్టీ తరలిరావాలని ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గంగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిసిసి పరిశీలకులు చంద్రశేఖర్ గౌడ్,ఆవేజ్ లు రానున్నారని పేర్కొన్నారు.నియోజకవర్గ ఇచ్చార్జి భోస్లె నారాయణ పటేల్ పర్యవెక్షణలో జరగనున్నట్లు వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ బలని రూపణకు రాబోయే రోజుల్లో తీసుకోన్నున కార్యాచరణను ఇట్టి సమావేశంలో చర్చించడంతో పాటు పార్టీ నామినేటెడ్ పోస్టుల భర్తీపై మర్గానిర్దేశం చేయనున్నట్లున్నారని వివరించారు.ఇట్టి కార్యక్రమంలో పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరూ వచ్చితమ భావాలను వ్యక్తపరచాలని కోరారు.

## ఆర్‌ఎంపిల నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి..



ప్రజాపక్షం/బైంసా: గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ప్రథమ చికిత్సలు చేస్తున్న ఆర్ఎంపిపీఎంపీలు మారుతున్న కాలానికి అనుగుణంగా తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షుడు మోహన్ సూచించారు.సోమవారం కుబీర్ మండల కేంద్రంలో నర్సింగ్ అసిస్టెంట్ కోర్సును పూర్తి చేసుకున్న ఆర్ఎంపీలకు సర్టిఫికెట్ల ప్రధాన కార్యక్రమంలో మాట్లాడారు.ప్రభుత్వ నిబంధనల అనుసరించి ప్రథమ చికిత్సలు అందించాలని సూచించారు.ప్రస్తుతం ఇకనైనా ఆర్ఎంపీలను గుర్తించి శిక్షణ అందించాలని తెలిపారు.భారత ప్రభుత్వ రంగ సంస్థ సాక్ష్యం స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో 20 మందికి 6 నెలల కాలంగా శిక్షణ అందించి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సాక్ష్యం తెలంగాణ ఇంచార్జ్ సౌజన్య,గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ యాదవ్,జిల్లా కార్యదర్శి గంధం పోశెట్టి,కుబీర్ మండల అధ్యక్షుడు శంకర్,జిల్లా సమన్వయ కర్త మన్య గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## టిబి రహిత గ్రామాలు ఆరోగ్య గ్రామాలుగా మారుతాయి



ప్రజాపక్షం/ఎడపల్లి: టీబీ ముక్త్ గ్రామ పంచాయతీ అనేది క్షయ వ్యాధిని నిర్మూలించడానికి గ్రామ పంచాయతీ స్థాయిలో తీసుకునే ఒక కార్యక్రమాన్ని బోధన్ డీఎల్‌పీఓ నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాలలో గురించి అవగాహన పెంచడం, స్క్రీనింగ్ ద్వారా రోగాలను గుర్తించడం, చికిత్సను ప్రోత్సహించడం దానిని నిర్మూలించడమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సి ఫారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో టీబీ ముక్త్ గ్రామ పంచాయతీ కార్యక్రమం నిర్వహించారు. నాగరాజు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు క్షయ గురించి, దాని లక్షణాలు, వ్యాప్తి మార్గాలు, చికిత్స, నివారణ గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామ స్థాయిలో క్షయను పూర్తిగా నిర్మూలించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. టిబి రహిత గ్రామాలు ఆరోగ్యకరమైన గ్రామాలుగా మారుతాయన్నారు. ఈ మేరకు గ్రామంలో క్షయ వ్యాధి లక్షణాలున్న 35మందివి కళ్లెం శాంపిల్లను సేకరించారు. ఈ కార్యక్రమంలో జిపి సెక్రెటరీ రాజు, వైద్య సిబ్బంది రాజశేఖర్, దేవేందర్, ఆశా కార్యకర్తలు కిషోర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ బంగ్లాదేశ్ పాకిస్తాన్ చొరబాటుదారులను అరికట్టాలి..

ప్రజాపక్షం/సారంగాపూర్: బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం సారంగాపూర్ మండల కేంద్రంలో తహసీల్దార్ శ్రీదేవికి బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల నుండి భారతదేశం లోకి అక్రమంగా చొరబడిన రోహింగ్యాలను గుర్తించి వెంటనే వారిని వారి వారి దేశాలకు పంపించేయాలి అనే డిమాండ్ చేస్తూ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాల్వ నరేష్, మండల నాయకులు, సాహెబ్‌రావు, గంగారెడ్డి, విలాస్, చెన్న రాజేశ్వర్, వీరయ్య, ఎల్లన్న, కరుణసాగర్‌రెడ్డి, నారాయణ, కోరిపల్లి రాజు, తిరుమలచారి, అల్లాడి నర్సయ్య, గంగాధర్, సాధు రామ్ రెడ్డి, లింగరెడ్డి, భీమాలింగం ముక్కెరప్రమోద్, నర్సయ్య, భూమేష్, సాయన్న, జాదవ్ వినోద్, రాథోడ్ ఉమేష్, పాల్గొన్నారు.

## భారత వ్యతిరేక శక్తులను సాగానంపాలి

ప్రజాపక్షం/ముధోల్ : భారతదేశంలో దుటున్న విదేశీ వ్యతిరేక శక్తులను దేశం నుండి సాగానంపాలని కోరుతూ బీజేపీ మండల అధ్యక్షుడు కోరి పోతన్న ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు.రాష్ట్ర బీజేపీ,స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తహసీల్దార్ కార్యాలయం లో వినతిపత్రం అందజేసినట్లు అధ్యక్షుడు తెలిపారు.మన దేశంలో ఉంటూ ఉగ్రవాదులకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరినీ ఏరి వేసి తరిమివేయాలన్నారు.అక్రమంగా ఉంటున్న విదేశీయులైన పాకిస్తానీయులు,రోహింగ్యలపై ఉక్కుపాదం మోపాలని వెల్లడించారు.ప్రతి ఏటా తమ దేశస్తులపై ఉగ్రవాదులు ఏదో దుర్ఘటన జరిపి ఎందరో ప్రాణాలను తీస్తున్నారని వారిని వదిలివేయకుండ ఎరివేసి ప్రతీకారం తీర్చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల కో ఆర్డినేటర్ కాసారం శ్రీకాంత్,నాయకులు మోహన్ యాదవ్,బత్తినోళ్ల సాయినాథ్,శ్రీనివాస్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ తరగతులను ఉపయోగించుకోవాలి

ప్రజాపక్షం/మోర్తాడ్: వేసవి శిక్షణ తరగతులను ఉపయోగించుకోవాలని ఎంఈఓ డి.సమ్మిరెడ్డి సూచించారు. సోమవారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ తరగతులను ఎంఈఓ సమ్మిరెడ్డి ప్రారంభించి, మాట్లాడారు. మ్యూజిక్, డ్యాన్స్, డ్రాయింగ్, యోగా, కరాటే తదితర వాటిపై విద్యార్థులకు ఈ శిబిరంలో శిక్షణ ఉంటుందన్నారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఈ శిబిరం ఉంటుందని చెప్పారు. శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఈఎంఓ సూచించారు.

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

ప్రజాపక్షం/మోర్తాడ్: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మోర్తాడ్ ఎఈఓ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని రైతులు ఈ నెల 6వ తేదిన ఉదయం 9గంటలకు మోర్తాడ్ రైతు వేదికలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని ఎఈఓ ఒక ప్రకటనలో తెలిపారు. కావున రైతులు ఆధార్ కార్డు, ఆధార్ లింక్ ఉన్న మొబైల్ తీసుకొని రావాలని, రిజిస్ట్రేషన్ చేయిచుకుంటేనే పీఎం కిసాన్ డబ్బులు వస్తాయని మోర్తాడ్ ఎఈఓ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎడపల్లి మండలంలో జోరుగా కురిసిన వర్షం

ప్రజాపక్షం/ఎడపల్లి: సోమవారం సాయంత్రం సమయంలో ఉరుములు, మెరుపులతో వాన కురవడంతో వాతావరణం చల్లబడింది. గత రెండు రోజులుగా వాతావరణంలో కొంత మేరకు మార్పు వచ్చింది. సోమవారం మధ్యాహ్నం వరకు ఎండలు దంచి కొట్టగా ఒక్కసారిగా కురిసిన వర్షంతో నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో ఉష్ణోగ్రతలు సైతం అదుపులోకి వచ్చాయి. వర్షం వల్ల వాతావరణం చల్లబడటంతో జనాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.